
# ఇది దారి కాదు!

చెళ్ళపిళ్ళ సీతా రాజేశ్వరరావు




గడియారం మూడు కొట్టింది.

గంట చప్పుడికి బాహ్యంలోకి వచ్చాను. కాని లేచి బుద్ధి అవలేదు. ఇంకా జాగ్రదవస్థ నన్ను పీడిస్తూనే వుంది. చాలా ఇబ్బందికంగా వుంది. కుడిచేత్తో కిటికీ రెక్క తెరచాను. ప్రపంచంతో నాకు సంబంధం కలిగినట్లు అనిపించింది. బయట యింకా చాలా చీకటిగా ఉంది. గాలి చల్లగా ఉంది.

అంతా చివరి హడావిడిలో వారున్నారు. బళ్ళు, సైకిళ్ళు అప్పుడప్పుడు చిన్న కార్లు రాంబాణంలా దూసుకుపోతున్నాయి. ఎవరికీ వినబడే ఓపికా, ఆలోచించే తీరుబడీ లేనట్లు కనిపిస్తున్నారు.

ప్రతివేట్లు చెప్పే జగన్నాధంగారూ, దగ్గుతూ పాడుం దేనుకునే అరవై యేళ్ళ మాజీ గుమాస్తాగారూ, అన్నమామా దెబ్బలాడే ఎదురింటి అలివేలమ్మగారూ నాకు కిటికీలోంచి దర్శనమిచ్చారు. చిన్నప్పు డు నిత్యాలుగా అందర్నీ చూసినవాణ్ణే. కాని ఇప్పటికిప్పుడే కొత్త. ఏదో తెలియని బాధ్య తెంతోనంలాంటిది నన్ను ఆ క్షణాల్లో ఆవరించుకుంటుంది.

'కాంతా! కాఫీ.' అలవాటుప్రకారంగా కేకేశాను.

కాని మరుక్షణమే గుర్తుకొచ్చింది, కాంత అమ్మాయిల్ని చూడడానికి వెళ్ళింది. నా పరధ్యానానికి నవ్వు వచ్చింది.

స్టౌ వెలిగించి కాఫీ నీళ్ళు పడేశాను.

ముఖం కడుక్కొని ప్రొద్దున్న తిరగేసిన పేపరే తిరిగి చూశాను. కాని ఏం విశేషాలు కనపడలేదు. మామూలు వార్తలే!

కాఫీ నీళ్ళ హోరు వినిపించింది.

కాఫీ కలుపుతూండగా రాఘవయ్య వచ్చాడు. 'ఏరా! ఏమన్నా పిండివంటలు మొదలెట్టావేమిటి?'

ఒక్క కాఫీ గ్లాసు అందిచ్చాను.

ఏమీ మొహమాటం లేకుండా అందుకుని 'టిఫిన్ కూడ ఉంటే చాలా బాగుంటుందిరా' అన్నాడు.

'తెరగా వస్తే అటువంటివి కూడ రుచిగా ఉంటాయి! అయినా నీ పోలీసు బుద్ధి పోనిచ్చుకున్నావు కాదు' అన్నాను నవ్వుతూ.

రాఘవయ్య నేను బాల్య స్నేహితులం. అక్షరాభ్యాసం దగ్గర్నుంచి, రిటైర్ అయ్యేదాకా యించుమించు దగ్గర దగ్గరగా వున్నాం. ఈ ప్రదేశ సంధ్యలో [illegible] యున్నవి పిండుల్ని, ఇంపార [illegible] రోజా పరీక్షించుకుంటూ [illegible] ఘాతుల్ని పొందుతూంటాం.

కాఫీ త్రాగాక హాల్లోకి వచ్చి కూర్చున్నాం. చదరంగం బల్ల సిద్ధం చేస్తుండగా రాఘవయ్య 'వద్దురా! ఈ రోజు మనసేం బాగోలేదు.' అన్నాడు.

ఇక [illegible]

తాకోట్టి పొలిగిలబాడకొ

విస్మయంగా చూశాను. "ఏమైందిరా?"

'అలా బయటకి పోదాం. మనస్సు కాస్త ప్రశాంతిగా వుంటుంది.'

ఇద్దరం కృష్ణ ఒడ్డున కూర్చున్నాం. గాలి చల్లగా వీస్తోంది. క్రిష్ణ తరంగాలు సంగీతం పాడుతున్నాయి.

రాఘవయ్య ప్రారంభించాడు. 'చలపతీ! ఈ వయస్సులో మనం కోరుకునేది డబ్బా, అన్నలూ కాదురా! ఆత్మీయుల ఆదరాభిమానాలు. అవే మన మనఃశాంతికి సోపానాలు. ఇన్నాళ్ళు మనం పెంచి విద్యాబుద్ధులు చెప్పించిన మన సంతానం నుంచి ఆప్యాయతని కోరతాం. అది శూన్యమైన నాడు చివరకు మిగిలేది వేదన!'

మొత్తానికి రాఘవయ్య యింట్లో ఏదో జరిగిందనిపించింది. అసలే వాడిది సున్నితమైన మనస్తత్వం ఏదైన కొంచెం వ్యత్యాసంగా గలిపిస్తే భరించలేడు. రకరకాల కోణాల్లో శల్యపరీక్ష చేసాడు.

'మా సుపుత్రుడు ఉద్యోగం మానేసి వ్యాపారం చేస్తాడట. ఇదంతా అవివేక ప్రోద్బలమే నాకు. దానికితోడు మామగారి మాట తోడయింది. జానకి పెళ్ళికి విలవేసిన పదివేలు తనకిచ్చేంటామ...' నిర్వేదంగా అన్నాడు.

వాడి బాధ అర్థమైంది. ఏకొంత చిన్న కారణమైనా చాలు. ఎవరయ్యాది మరీ భాగ్యవంత కుటుంబం కాకపో నా పిల్లలందరికి మంచి సంబంధాలు చేశాడు. ఆఖరిపిల్ల జానక్కి కూడ సంబంధాలు వెతుకుతున్నాడు.

'ఈ వయస్సులో కళ్ళున్న పశువాడు దాన్ని తీర్చుకోడానికి దార్లు వెతుకుతారురా. కొంత మంది మూర్ఖంగా సవరిస్తారు, మరి కొంతమంది రాక్షసత్వం అవలంబిస్తారు. కోడలపిల్ల సాధింపులూ, రాహాంకాలూ, పక్కమీదో పక్కమీసో పెట్టి తిట్లు, వాడు కిరివడ్డం... ఛ... ఛ...సిగ్గు... సిగ్గు... వెధవ జీవితం.'

'రాముహా! వెంట్రుకలున్నప్పుడు పిక్కకోవక మానవురా! అన్నీ వర్చుకుపోవాలిరా. నేను కూడా ఆనందుకి చెబుతాను. మిగతా విషయాలు తర్వాత ఆలోచిస్తాం...' అన్నాను స్థిరంగా.

చిన్న మాష్టే. పాతుపత్రాల బహుమాయంగా

# ఇది దారి కాదు!

అప్పుడిరా, నీ జీవితం వడ్డించిన విస్తరి. ఇద్దరు ఆడపిల్లలకి మంచి సంబంధాలు చేసి పంపేశావు. హాయిగా గుండెల మీద చెయ్యి వేసుకుని కూర్చున్నావు. ఇంకా నన్ను బాధలూ, సమస్యలూ పూర్తిగా వదల్లే లేదు.' వేదనాపూరితంగా అన్నాడు.

సమస్య వచ్చినప్పుడు అలాగే అనిపిస్తుంది అందరికీ. ఎదుటివాడేదో సుఖపడిపోతున్నాడని భ్రాంతి పడతాడు కాని దూరపు కొండలు అందంగా కనపడతాయి తప్ప, వాటిలోని రాళ్ళు, పొదలు కనిపించవు.

*  *  *

భోజనం పూర్తయ్యేసరికి తొమ్మిది అయింది.

డ్రాయర్ మీద సాయంత్రం వచ్చిన రెండు కవర్లు అందుకున్నాను. శాంత యింత పెద్ద ఉత్తరాలు రాస్తుందా? అని ఆశ్చర్యపోతూ విప్పాను.

'శ్రీవారికి; మద్రాసు.

## వెళ్ళిపోయుంటుందిఆశ!

అమావాస్య అర్ధరాత్రి!
కాటుకలు పులుముకున్న కారుచీకట్లు
ధాత్రినిండా అలుముకున్న రాత్రి
మసిబారిన నాహృది గదిలో
వేకువను ఖతంచేసి చీకటిని మతంచేసిన
రాత్రి!
తట్టారు తలుపు ఎవరో!
అందరినుంచీ నన్ను వేరుచేసిన అర్ధరాత్రిలో
నా ఎడద తట్టిందెవరూ?
'ఎవరది' అడిగాను గుండెగదిలోంచీ,
'తియ్యండి తలుపు' అవతలి కంఠం.
అందనివన్నీ అందుకో గలవని చాటిచెప్పే
కంఠం!
పొందనివన్నీ పొందుకోరి వస్తాయనిబోధించే
తియ్యని కంఠం!
హృదయ కవాటం తెరిచాను
'ఎవరండీమీరు?' అడిగాను
'ఆశను నేను!' అన్నది కరదీపిక కాంతుల్లో
'క్షమించండి దారి తప్పివట్టున్నారు మీరు!
రావలసింది ఈ గ(హృ)దిలోక్కాదు మీరు!
రాంగ్ అడ్రస్ యిచ్చారెవరో మీకు!
అంటూనే బిగించాను హృదయకవాటాన్ని
వెళ్ళిపోయుంటుంది ఆశ!

—ఓలేటి శ్రీనివాసరావుశాను.

శాంత నమస్కరించి వ్రాయునది.

ఆ రోజు క్షేమంగా చేరాను, అల్లుడు అమ్మాయి స్టేషన్‌కి వచ్చారు. శారద నన్ను చూడగానే చాటంత మొహం చేసుకుని 'నాన్నగారు రాలేదేం' అని అడిగింది. దానికి నామీదకంటె మీమీదే అభిమానం ఎక్కువాయె! రిక్షాలు పిలుస్తారేమో అనుకున్నాను. స్టేషన్ బయటకి వచ్చాక, కాని దూరంగా వున్న పల్లకారుని చూపి, 'అమ్మా మొన్ననే కొన్నాము. బిజినెస్ మొదలెట్టాక టాక్సీఖర్చులు భరించలేక దాన్ని కొన్నాం' అంది. ఉద్యోగం మానేసి వ్యాపారం మొదలుపెట్టాట్ట. తన వాటా కొచ్చిన ఆరెకరాలు అమ్మేసి వ్యాపారంలో పోశాడట.

ముచ్చటగా చిన్నమేడలో వుంటున్నారు. నిజంగా శారద అదృష్టవంతురాలండీ, సౌకర్యం, డబ్బూ దర్పం, వున్నలో చూసుకునే అల్లుడూ. అంతకంటే ఏం కావాలి చెప్పండి. నా మనస్సు ఆనందంతో పొంగిపోయింది.

ఫో, ఖరీదైన ఫర్నిచర్, కారు, ఒక టేమిటి వాళ్ళు కొనలేని సౌఖ్యంలేదు. ఇద్దరూ డబ్బుని మంచినీళ్ళలా ఖర్చు పెట్టేస్తారు. మొన్న రాణి పుట్టినరోజు ఎంతో వైభవంగా చేశారు ఇంచుమించు పెళ్ళి అనుకోవన్ను వెయ్యమందిదాకా భోజనాల కొచ్చారు.

'అమ్మాయ్! పుట్టినరోజుకి యింత ఖర్చు ఎందుకే. ముందు వెనకా ముందూ చూసుకోవాలి. రేపు కావాలంటే ఎవరిస్తారు?' అన్నాను అమ్మాయితో.

శారద చిన్నగా నవ్వేసి 'అమ్మా! కాలం మారిపోయిందే! ఎప్పటి తగ్గట్టు నడుచుకోవాలి. ఇలాంటి పార్టీలివ్వడం మర్యాద కూడాను. డబ్బు ఏముంది? వస్తుంది. పోతుంది. కాని మనం దాని విలువ ఉపయోగించుకున్నామా అన్నదే ప్రశ్న' అంది.

ఏం మాట్లాడను? కొట్టి చెప్పడానికి చిన్నపిల్లలా. అజ్ఞానం వాళ్ళకీ వుండలేదా!

కారులో మద్రాసు అంతా తిప్పారు. ఎన్నెన్నో చూపించారు. మహాబలిపురం, తిరుపతి కూడ చూపెట్టారు. నాకోసం ఓ అయిదారు వేలయినా ఖర్చుపెట్టి వుంటారు. ప్రతిదీ కొనడమే! నాకు వచ్చే పిచ్చి వేసేదంటే నమ్మండి



దీర్ఘ రోగులకు

ఉత్తమ వైద్యము


నపుంసకత్వము, శుక్లనష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము (దమ్ము), బోధకాళ్ళు, చెవుడు, కడుపునొప్పి, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టలు ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ పి. కుమారస్వామి దేవర టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 551.

బ్రాంచి : 9—డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17



వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



ప్రిన్స్ 71' జపాన్ మోడల్ పూచీతో ప్రపంచ ఖ్యాతిగల అందమైన 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్, నైట్ ల్యాంపు, 2 స్పీకర్లు గలవి నెలకు రు 5 వంతున చెల్లించి పొందండి. వెల: రు. 320. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపవచ్చును. నేడే వ్రాయండి.

NEO JAPAN TRADERS(ASW)

P. B. 1289, Delhi—6.





ఆరోగ్య, అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

మహిళలు ఆధారపడునది

ఆరోగ్య సౌభాగ్యములకు

70 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది.





కేసరి కుటీరం

ప్రైవేట్ లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

విజయవాడ-సికింద్రాబాదు-మధుర-బెంగుళూరు


# ఇది దారి కాదు

నిరక్షణ పోయి వచ్చానేమో అని బాధపడి పోయాను. కాని నా బాధని లెక్కపెట్టే దెవ్వరు?

నా రోజు పాయింత్రం...

నేను శారద కబుర్లు చెప్పుకుంటూ వరండాలో కూర్చున్నాం. అల్లుడు ఆఫీసు గదిలో వున్నాడు.

ఇంతలో రాణి ఏడుస్తూ వచ్చింది.

'ఎందుకే ఆ ఏడుపు. ఎక్కడయినా పడ్డావా?' అంది శారద.

అది ఏడుస్తూ చెప్పింది. 'నా గొలుసు ఎక్కడో పోయిందే. అడుకుని వచ్చేసరికి మెడలో లేదు'

అంతా వెతికాం. ఏం లాభం? ఎక్కడా కనిపించలేదు. అది మొన్ననే పుట్టిన రోజుకని నాలుగు వేలు పోసి కొన్నారు. నాలుగు రోజులు కాలేదు. శారద రెండు తగిలించింది కోపంతో.

ఇంతలో అల్లుడు వచ్చాడు. 'అనవసరంగా దాన్ని కొడతావెందుకు? పోతే పోనీ వదిలే మళ్ళీ కొనుక్కుందాం. రాణి...ఏడవకమ్మా రేపు మళ్ళీ కొంటాగా...బిస్కెట్లు తిందాం రా' అని తీసుకుపోయాడు.

నాలుగు వేలు పోయినా నిశ్చింత.

వారం రోజులు గడిచి పోయాయి. ఇక వెళ్ళిపోతానన్నాను. వాళ్ళు ఒప్పుకోలేదు. మరో నాలుగు రోజులు వాయిదా వేశారు. తప్పలేదు. చివరకు ఇలాగే తేవేం ప్రయాణం ఖాయం అయింది.

ఆరాత్రి ఎందుకో నిద్రపట్టలేదు. పన్నెండు దాటాక మెలకువ వచ్చింది. మంచినీళ్ళకని క్రిందకి వచ్చాను. ఆఫీసు గదిలో నుంచి మాటలు వినిపిస్తున్నాయి. అవి వంతంగ నా చెవిలో పడ్డాయి.

'శారదా! ఈ బిజినెస్‌లో మనం మోస పోయాం. యాభై వేలకి తిలోదకాలు ఇచ్చుకోవచ్చు. మీ అమ్మగారి రాకవల్ల మరో పదివేలు అయ్యాయి. మనం ఎంత గొప్పగా బ్రతకాలనుకొన్నామో, దాని పునాదులు కదలిపోతున్నాయి' అల్లుడి కంఠం ఎంతో నిరాశగా ధ్వనించింది.

'మీరు ప్రతిదానికీ బాధపడకండి వ్యాపారం అన్నాక నష్టం రాక తప్పుతుందా. అంతగా అవసరమైతే కారు అమ్మేద్దాం. అన్నీ సవ్యంగానే జరుగుతాయి.'

'అదే నా ఆశకూడ. ఉద్యోగం చేస్తే ఎక్కడ వేసిన నాళ్ళం అక్కడే వుంటాం. ఇంతో ఎదిగిపోవాలనుకున్నా ఎదగలేం. అందుకేగా నీ మాటమీద వ్యాపారంలోకి దిగుత...'

ఇక ఆరాత్రి నాకు శివరాత్రి అయింది. వాళ్ళిద్దరూ తప్పుదారిలో నడుస్తున్నారా? గాలిమేడలకి పునాదులు త్రవ్వాలనుకుంటున్నారా? లభించని సుఖాలకోసం బ్రతుకుని బలిపెట్టడానికి సిద్ధమవుతున్నారా? రకరకాల ప్రశ్నలతో తెల్లారింది.

చిన్నమ్మాయింటికి బయలుదేరుతున్నాను.

మీ

శాంత.

అమలాపురం

శ్రీవారికి

శాంత నమస్కరించి వ్రాయునది మీరు ఆరోగ్యంగా, కులాసాగా వున్నారని భావిస్తున్నాను

వాకిట్లో బండి ఆగింది. సుభద్ర వీధి అరుగులు తుడుస్తోంది. నన్ను చూసి శారదలా యెదురుపోలేదు. మామూలుగానే రావే! అమ్మా!' అంది. బండికి డబ్బులిచ్చేసి లోపలికి నడచాను.

దూరం ప్రయాణంవల్ల శరీరమంతా కదలిపోయింది. విపరీతమైన తలపోటు నిస్త్రాణతో కూర్చున్నాను.

సుభద్ర మంచినీళ్ళిచ్చి 'హఠాత్తుగా వూడిపడ్డావేమిటే' అంది అది అలా ప్రశ్నించడం నాకు చాల బాధనిపించింది. కుర్రతనంకదాని సమాధాన పడ్డాను. ఓ గంట కబురతో గడచిపోయింది. మళ్ళీ మాధవరావు ఐదెకరాలు కొన్నాడట. మొత్తం పాతిక ఎకరాలుందట. చాల ఆనందించాను.

కాని ఇల్లు మాత్రం నరకంలా వుంది. పాత మండువాయిల్లు పైకప్పు చిల్లుపడి పోయింది. దూలాలు పుచ్చినయి. గోడలు కొన్ని కూలిపోయాయి. ఇల్లంతా చీకటిమయం. ఎప్పుడూ దులిపినట్లు లేదు. పిడకలు, డొక్కలు, కొబ్బరాకులు, గడ్డిమేట్లు, జనపకట్టెలతో యిల్లు చాల చీదరగా వుంది.

'అమ్మాయ్! ఈ యిల్లు ఎప్పుడయినా కూలిపోతుంది. ముందరే జాగ్రత్తపడి వో

కొంత తీసుకోరాదా?' అన్నాను.

సుభద్ర తిరస్కారంగా అంది: 'పది రోజుల దండగ. ఎందుకు లేవే! ఈ యిల్లు మరో పదేళ్ళదాకా ఫరవాలేదు.'

సాయంత్రం పడింది.

గోపి బడినుంచి వచ్చాడు. ఈసుపుల్లలాగ వున్నాడు. నన్ను చూసి వాలిపోయాడు 'అమ్మమ్మా' అంటూ...

'సుభద్రా! కాస్త కాఫీనీళ్ళు పడేయమ్మా తలనొప్పిగా వుంది' అన్నాను చివరకు ఆ ప్రయత్నం చేయకపోయేసరికి.

'పాలు విరిగిపోయాయమ్మా.' అంది నిర్వికారంగా.

నాకు అదోలా అనిపించింది. నేను తెచ్చిన పకోడీల పొట్లం ఆత్రంగా తింటున్నాడు గోపీ.

'ఇవేమిటి అమ్మమ్మా'

'పకోడీలురా! ఎప్పుడూ తినలేదా?'

తల ఊపాడు అడ్డంగా 'అటుకులు మరమరాలు తప్ప ఏమీ తినలేదు అమ్మమ్మా.'

నాకెంతో జాలివేసింది. పాడి పంట వున్నాయి. ఒక్కగా నొక్కబిడ్డ. ఎంతో యిదిగా పెంచుకోవాలి. మరిదేంఖర్మ?

సంధ్యవేళలో మాధవరావు వచ్చాడు. అరగంట అయినా మాట్లాడాడు ముక్కుబడిగా. కాని అందులో ఆప్యాయత, గౌరవం లేవన్న మాట స్పష్టం. పాలుపంచాలన్న నెపంతో యింటోక్కి వెళ్ళిపోయాడు. నీళ్ళుపోసుకుందామని లేచాను.

'మీ అమ్మ వచ్చిందని లేనిపోని గొప్పలకు పోకు. ఇక్కడికే అన్ని ఖర్చులూ చాల పెరిగిపోయాయి. ఎక్కడలేని బంధువులూ వస్తోన్నారు.' మాధవరావు మాటలు విన్నాక వెంటనే లేచి వద్దామనిపించింది.

తెల వారింది. దొడ్లోకి నడుస్తూండగా సుభద్ర కంఠం ఖంగుమని వినిపిస్తోంది.

'ఎవరిస్తున్నారే నీకు చిక్కని పాలు? నీ కిష్టమయితే పట్టుకెళ్ళు, లేకపోతే లేదు. అనవసరంగా వాగకు. పాలకోసం ఛస్తున్నారు జనం!'

'పొయ్యండమ్మా. ఏ నీళ్ళో ఆ నీళ్ళు' అంది వచ్చిన మనిషి.

అర గేదె పాడి అమ్మకమే. పిల్లాడికి కూడ పెరుగుచిక్కు వేయదు. ప్రొద్దున్న ఒక్కసారే కాఫీ కాస్త తాగుతారు.

నేను వంటలోకి పోయాను. తొమ్మిది గంటలు ప్రొద్దు ఎక్కింది. సుభద్ర మెయ్యి దగ్గర వుంది.

'సుభద్రమ్మగారు పిడకలు తెచ్చానండి వో వంద' అంటూ వో మనిషి వచ్చింది.

'నువ్వేటే వరాలూ! వంద ముప్పావలా, వెయ్యనా?'

'అదేమిటమ్మా. మున్సబుగారి పెళ్ళాం వంద అర్ధరూపాయికి వేస్తోంది. మీరు ముప్పావలా అంటున్నారు.'

'అవునే! ఆవిడ మట్టి కలిపి అర్ధరూపాయికి వేస్తుంది. అక్కడికే పో.'

'అందరూ చేస్తున్నారమ్మా' అంటూ ముప్పావలా యిచ్చి పట్టుకెళ్ళింది.

రెండురోజులు గడిచిపోయాయి. వోనాటి మధ్యాన్నం భోజనం ముగించి చెయ్యి కడుక్కుందుకి నూతిదగ్గరకు వచ్చాను.

సుభద్ర పాకదగ్గర మంచుని రెండు బిందెలు గానోంది. 'సుబ్బమ్మా ఆరు రూపాయిలిస్తాను. వడ్డీ తెలుసు కదా. రూపాయికి రోజుకి అణా!'

వచ్చిన మనిషి 'అదేమిటమ్మా! అరవై రూపాయల వరుక్కి ఆరు రూపాయలిస్తావా? అమ్ముకుందామంటే వస్తాయి రెండు పాతికలు. ఏదో అవసరం వచ్చిందనికాని...' అంది.

'అప్పుతో అవసరం అందరికీ వుంటుంది సుబ్బమ్మా. మరో నాలుగు రూపాయిలిస్తాను. కావలిస్తే వుంచు లేకపోతే పట్టుకుపో.'

నిర్దయంగా అంది ఆ మనిషి. 'సరే నమ్మా. అవసరం తప్పనిసరి. బేగ' యిప్పించండి' అంది.

'రెండునెలల్లో తీసుకోపోతే — వరుకు వదులుకోవాల్సి వుంటుంది.'

'తెలుసమ్మా. రెండు గుండిగలు పది ఆకో లేవా?'

ప్రతీ వరుకుని డబ్బులోకి మార్చేస్తారు మొగుడూ పెళ్ళాం. ఏమి అనుభవించాలని కాని, ఆనందించాలని కాని వారికి లేదు.

---

ఆంధ్రప్రభ    తేది 1-4-



# కనబడుట లేదు

మా ఎం. ఎల్. ఏ. కనబడుట లేదు —


షుమారు ఐదు సంవత్సరాల క్రితం జనరల్ ఎన్నికలలో కనపడిన మా ఎం.ఎల్.ఏ ఇంత వరకు కనబడుట లేదు.

ఆచూకి తెలిపిన వారికి తగిన పారితోషికము ఇవ్వబడును —

నాయనా! నీవు చేసిన తప్పులన్నీ క్షమిస్తున్నాం. వెంటనే రా!

ఇట్లు
ప్రజానీకం

# అష్టకష్టాలు



గులుసు వేంకటరమణయ్య. ధర్మపథం

అష్టైశ్వర్యాలు ఉన్నట్లుగానే అష్ట కష్టాలు కూడా ఉన్నాయి. ఐశ్వర్యాల సౌఖ్యాన్ని కలిగించేటట్లుగా కష్టాలు బాధనూ క్లేశమూ కలిగిస్తాయి. అష్టకష్టాలను ఈ విధంగా చెప్తారు.

"ఋణార్త ఉచ్ఛిష్ట వృద్ధత్వం
జార చోర దరిద్రతాః
రోగశ్చ భుక్తశేషశ్చ
అష్టకష్టాః ప్రకీర్తితాః"

అప్పు చెయ్యడం, ఇతరులను యాచించడం, ముసలితనం, జారత్వం, చోరత్వం, దరిద్రత, రోగం, ఎంగిలి అన్నం — ఇవి అష్ట కష్టాలు, ఇవి భరించరానివి — ఎంతో బాధను కలిగిస్తాయి.

ఇచ్చేవాడుంటే — ఋణం చెయ్యడం సంతోషంగా వుంటుందేగాని, దాన్ని తీర్చేటప్పుడు పడే కష్టం అప్పు తీసుకున్న వాడికే తెలియాలి. అతడు అప్పిచ్చే వాడి కోపానికీ, గురికావలసి వస్తుంది.

ఒకణ్ణి 'దేహి' అని అడగడమూ కష్టమే! అడిగేటప్పుడు ఒళ్ళు చచ్చిపోతుంది. అలా ప్రాధేయపడినా 'లేదు పొ'మ్మంటే మనస్సులో పడే బాధ ఆ పరమాత్మునికే ఎరుక.

అవయవాలు అన్నీ దృఢంగా ఉన్నప్పుడు పడి పనిచేసి నాలుగు డబ్బులు సంపాదించుకోవచ్చు. ఇతరులమీద ఆధార పడకుండా తన పనులు తానే చేసుకోవచ్చు. అవయవాల పటుత్వం నశించే వార్ధక్యం వస్తే అన్నింటికీ పాట్లే!

తన మనిషి జారత్వం ఆరోపించబడినా దొంగతనం ఆరోపించబడినా అవమానం తప్పదు. దానికితోడు శిక్షకూడా ఒకప్పుడు అనుభవించవలసి వస్తుంది.

వీటన్నింటినీ మించినది లేమి! ఆ లేమి వలనే అప్పులు చెయ్యడం, ఇతరులను ప్రాధేయపడడం సంభవిస్తుంది. దరిద్రుణ్ణి ఎవ్వరూ లెక్కచెయ్యరు. దారిద్ర్యం — మరణం — ఈ రెండింటిలోనూ దారిద్ర్యమే ఎక్కువ బాధ కలిగించేదని నీతివేత్తల మహావాక్యం.

తగ్గని కష్టం ఎలాంటిదో రోగం కూడా అటువంటిదే! రోగం కష్టమైనది కాదని ఎవ్వరూ అనరు.

ఎంగిలి అన్నం, ఎంగిలి వస్తువులు తినడం కష్టంకాదని ఎవ్వరూ అనరు. ఆకలి కడుపును దహిస్తున్నా ఎంగిలి చేసిన వాటిని తినడానికి మనస్కరించదు. 'ఇక తినక తప్పదు' అనే స్థితి వచ్చినప్పుడు — మనస్సులో బాధపడుతున్నా, ఆకలి బాధ తీరడానికి ఉచ్ఛిష్టాన్ని తినవలసి వస్తుంది.

ఇవన్నీ అష్ట కష్టాలని మనవారు నిర్ణయించారు. ●

# ఇది దారి కాదు

గోపిగాడు జ్వరంవస్తే హాస్పటల్లో చేర్చి ఇరవైరూపాయల కష్టం బాగా కాని డబ్బులు తీసుకురాలేదు. ఏదేం చోద్యమో!

రేపు బయల్దేరి వస్తున్నాను.

నీ
శాంత.

రెండు ఉత్తరాలూ నా మనసులోని శాంతిని హరించాయి. ఏదో వేదన ఏదో తపన. ఎందుకిలా జరిగింది! పిల్లలు, శాంత రోగాలుగా ఎందుకు తయారయ్యారు? ఇక్కడ వుండీ ఏమి సంపాదిస్తున్నాను? అన్నీ వదిలేసి ముళ్ళ మీద ఎందుకు పోతున్నారు. జీవనపథంలో సుఖం, సంతోషాన్ని హరించేసుకుని ఎక్కడికీ పయనం?

మర్నాడు శాంత వచ్చింది. ఉత్తరంలోని విశేషాలే మళ్ళా పునశ్చర్య చేసింది.

'నాకు చాల దిగులుగా వుంది. శారద బతుకేమో అలా వుంది. ఉన్న దానిలో సుఖంలేదని ఎక్కడో ఏదో ఉందని విధాత భ్రాంతిలో పడి డబ్బుకోసం జీవితమంతా పరుగులు తీస్తోంది. సుఖం దానికి దక్కేదెవరు. సౌభాగ్యం అన్నీ వుండీకూడ జీవితాన్ని నరకం చేసుకుంటోంది. కన్న మాధుర్యాన్ని పోగొడుతోంది. ఎవరు సుఖపడాలని? ఎందుకీ తహ తహ?'

శాంతని ఏరా వోదార్చాలో తెలియలేదు. మనస్సులో ఏవో భావాలూ, ఉద్రేకాలు సమరం ప్రారంభించాయి.

'శాంతా! మనం కేవలం ప్రేక్షకులం. మనమేమీ చేయలేం. ఏదో చెయ్యాలని ప్రయత్నించడం కూడా తెలివితక్కువే. వాళ్ళూ పెద్దవాళ్ళయ్యారు. తప్పుచేస్తున్నామని వాళ్ళు జీవితం నుంచి, అనుభవం నుంచి తెలుసుకోవాలి. అప్పుడే వాళ్ళకి ఏ దారిలో నడిస్తే శాంతి, సుఖం — కలిసివస్తాయో అర్థం అవుతుంది. మనం ఎన్ని చెప్పినా చెవిటివాని ముందు శంఖారావంలా వుంటుందిప్పుడు. ఏలా జరుగుతుందో చూద్దాం.'

'అంతేనంటారా' అంటూ శాంత నా ఒడిలో వాలిపోయింది. గోడ గడియారం చీకటిలో పన్నెండు కొట్టింది. ●